మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## రామకోటి సంస్థకు మరోసారి భద్రాచలంలో చోటు

-300 కిలోల గోటి తలంబ్రాలు (వడ్లు) ఇవ్వనున్న దేవస్థానం

**గజ్వేల్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:**

శ్రీరామనవమి రోజున భద్రాచల శ్రీసీతారాముల కళ్యాణానికి గోటితో ఒలిచిన వడ్లను(గోటి తలంబ్రాలను) మాత్రమే వాడనుండగా, గోటి తలంబ్రాలను ఒలిచే కార్యక్రమంలో భద్రాచల దేవస్థానం గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్తసమాజం ధార్మిక సేవాసంస్థకు నాలుగోసారి చోటు కల్పించిందని ఆసంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 28సంవత్సరాల నుండి రామనామమే ప్రాణంగా భావించి ప్రతి భక్తునిచే రామనామాన్ని లిఖింపజేయిస్తూ వారికి ముక్తిమార్గాన్ని చూపిస్తున్న విషయాన్ని గమనించిన భద్రాచల దేవస్థానం మా సంస్థకు అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. 2023లో 20కిలోలు, 2024లో 150కిలోలు, 2025లో 250కిలోల గోటి తలంబ్రాల (వడ్ల)ను ఇచ్చారని, ఈ సంవత్సరం 300కిలోల వడ్లను ఇస్తున్నారని రామరాజు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

**మిరుదొడ్డి, జనవరి 17, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మిరుదొడ్డిగ్రామ 4వవార్డులో శుక్రవారంరాత్రి ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె కాలిపోయింది. గ్రామస్థులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముక్కపల్లి ఎల్లవ్వకు చెందిన గుడిసె షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోవడంతో ఇల్లు కట్టుకోవడానికి దాచుకున్న రూ.50వేల డబ్బులు కాలిపోయినట్లు తెలిపారు. వార్డుసభ్యులు పెద్దమతారి ఎల్లవ్వద్వారా విషయం తెలుసుకున్న సర్పంచి ఎలుముల మహేశ్వరిదేవరాజ్ వెంటనే స్పందించి కాలిపోయిన గుడిసెను పరిశీలించారు. అనంతరం బాధితురాలికి రూ.5వేల ఆర్థికసహాయం అందించారు. ప్రభుత్వంతరపున ఆర్థికసహాయం అందించేలా కృషిచేస్తానని తెలిపారు. దీనికి తగుచర్యలు తీసుకోవాలని కార్యదర్శి ఎండి.ఫైమ్‌కు లైన్‌మెన్ నవీన్‌కు ఫోన్‌లో సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి కర్ణాకర్, వార్డుసభ్యులు పెద్దమతారి ఎల్లవ్వ, గుండోళ్ల మల్లేశం, లక్ష్మణ్, మద్దెల రాజయ్య, పూస రాజు, కాలనీవాసులు ముక్కపల్లి కనకరాజు, ఎర్రోళ్ల దీపక్, చిన్నగాళ్ల బాలరాజయ్య, ఎర్రోళ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన కార్పొరేటర్ దంపతులు



రవాణశాఖామంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ దంపతులు

**రామచంద్రాపురం, జనవరి 17, ప్రభాతవార్త:**

మకర సంక్రాంతి పండగను పురస్కరించుకుని శనివారం రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ హైద్రాబాద్‌లోని నగర ఇంచార్జి రోడ్డు, రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సి.దామోదర్ రాజనర్సింహలను మర్యాదపూర్వకంగా కలుసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## తీగుల్, దౌలాపూర్ గ్రామాలలో పులి సంచారం

-ప్రజలు, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

-మండల వ్యవసాయాధికారి వసంతరావు

**జగదేవ్‌పూర్, జనవరి 17, ప్రభాతవార్త:**

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్, దౌలాపూర్ గ్రామాలలో పులి సంచారం ఉన్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారని మండల వ్యవసాయాధికారి వసంతరావు తెలిపారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు, రైతులు తగుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు రాత్రివేళల్లో పొలాలవైపు వెళ్ళవద్దని, పిల్లలు, వృద్ధులు బయటతిరగవద్దని అన్నారు. అవసరమైతే గుంపులుగా మాత్రమే వెళ్లాలని అన్నారు. ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అటవీశాఖ లేదా స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ఓటరు జాబితాను సరిచేయాలి

-జిల్లా కలెక్టర్‌కు కేతోజు వినోద్‌చారి వినతి



జిల్లా కలెక్టర్ హైమావతికి వినతిపత్రం అందజేస్తున్న కేతోజు వినోద్‌చారి

**గజ్వేల్, జనవరి 17, ప్రభాతవార్త:**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో గల ఓటర్లను ఇంటి నెంబర్ ఒకే విధంగా ఉన్న కారణంగా 19,20 వార్డులలో చేర్చడం జరిగిందని కేతోజు వినోద్‌చారి శనివారం జిల్లా కలెక్టర్ హైమావతికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయావార్డులలో చేర్చిన ఓటర్లను తిరిగి 6వవార్డులోకి మార్చాలని కోరారు. ఈవిషయంపై మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినా, సరిచేయకుండా ఫైనల్ ఓటర్ లిస్ట్‌ను విడుదల చేశారని తెలిపారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు అక్షయ ఎంపిక

**పుల్‌కల్, జనవరి 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కోడూర్ గ్రామానికి చెందిన సగ్గల్ల శ్రీనివాస్-ఇందిర దంపతుల కుమార్తె సగ్గల్ల అక్షయ జాతీయస్థాయి హాకీపోటీలకు ఎంపికయింది. జిల్లాకేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యను అందుకుంటున్న అక్షయ జిల్లాకేంద్రమైన వనపర్తిలో ఈ నెల 3,10వ తారీఖులలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికయింది. ఝార్ఖండ్‌లో ఈనెల 24వతేదీన జరిగే ఈపోటీలలో అక్షయ పాల్గొంటున్నందుకు అక్షయ తల్లిదండ్రులు, పాఠశాల బాధ్యులు సంతోషం వ్యక్తంచేశారు.

## వార్డుల రిజర్వేషన్‌లలో ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం

-అదనపు కలెక్టర్‌కు ఎమ్మెల్యే మాణిక్‌రావు ఫిర్యాదు



అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:**

జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 37వార్డులకు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల రిజర్వేషన్‌లలో ఎస్సీ,ఎస్టీలకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శనివారం అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. మున్సిపల్‌లో 37 వార్డుల ఉండగా ఎస్సీలకు 4, ఎస్టీలకు ఒకే ఒక వార్డును కేటాయించడం సరికాదన్నారు. ఎస్సీల రిజర్వేషన్ 15 శాతానికిగాను 37వార్డులకుగాను 6స్థానాలు రావాల్సి ఉండగా కేవలం 4వార్డులనే కేటాయించారని విమర్శించారు. గతంలో 24వార్డులు ఉన్నప్పుడు 3వార్డులు కేటాయించారని గుర్తుచేశారు. ఎస్టీలకు ఒకవార్డు మాత్రమే కేటాయించారని ఆవేదన వ్యక్తంచేశారు.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



పట్టణంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డితోపాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 25 నెలలు గడుస్తున్న 6 గ్యారంటీల హామీలు అమలుచేయక ప్రజలను మోసంచేసిందని ఎమ్మెల్యే సునీతారెడ్డి విమర్శించారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో రెండవరోజు కాంగ్రెస్ బకాయి కార్డులను పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే సునీతారెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డితోపాటు దుర్గప్పగారి అశోక్‌గౌడ్, నహీముద్దీన్, నాయకులు సత్యంగౌడ్, పంబల బిక్షపతి, బాల్‌రెడ్డి, షేక్ హుస్సేన్, రింగుల ప్రసాద్, ఆంజనేయులుగౌడ్, ఆనంద్‌కుమార్, తొంట వినయ్‌లు పాల్గొన్నారు.

# 'హస్త'వాసికోసం ఇతర వార్డులపై ఫోకస్...!

-వార్డుల్లో స్థానిక కేడర్‌నుంచి వ్యతిరేకత


-మంత్రివద్దకు వెళుతున్న మడత పేచీ

-బిఆర్ఎస్‌లో అభ్యర్థిత్వానికి పోటీ నామమాత్రమే

**జోగిపేట, జనవరి 17, ప్రభాతవార్త:**

అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో రిజర్వేషన్లు ఖరారు కావటంతో చాలామంది ఆశావహులు నిరుత్సాహానికి గురయ్యారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఇరవై వార్డులుండగా, ఈ సారి బరిలో నిలవాలనుకున్న నాయకులు గత సంవత్సరకాలంగా తమ స్వంతవార్డులలో పలు సేవాకార్యక్రమాలు చేపట్టడంతోపాటు దసరా, దీపావళి, సంక్రాంతిపండగలకు తమకు తోచిన విధంగా ఇంటింటికీ స్వీట్లు పంపిణీచేశారు. మరి కొంతమంది మాజీలు కొందరు తమవార్డులలో ఇక ముందు తమకు వ్యతిరేకంగా నిలిచి తట్టుకోలేని స్థాయిలో అన్ని పండగలకు, మిగతా మంచిచెడు కార్యక్రమాలకు తమవంతుగా ఆర్థిక సహాయంతో పాటు పలురకాలుగా సేవలందించారు. ప్రస్తుతం ఖరారైన రిజర్వేషన్లతో పలువురు చైర్మన్ బరిలో ఉంటారనుకున్న వారి అంచనాలన్నీ తలక్రిందులయ్యాయి. దీంతో వారు తమకు అనుకూలంగా ఉన్న మిగతావార్డులలో పోటీచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ జనరల్ కేటగిరీకి కేటాయించిన సందర్భంలో ఎట్టిపరిస్థితుల్లో వేరేవార్డుల్లో అయినా పోటీచేసి గెలవాలనే తపనతో ఈపాటికే తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకోసం వారు నిలబడాలనుకుంటున్న వార్డుల్లో తమ స్వంతపార్టీ నాయకులు ఎవరు ప్రస్తుతం బరిలో ఉండాలనుకుంటున్నారో వారిని బుజ్జగించి, తాము ఆవార్డులలో టికెట్ పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈపరిస్థితి అధికార కాంగ్రెస్ పార్టీలో అధికంగా ఉండగా, బిఆర్ఎస్‌లో మాత్రం చైర్మన్ బరిలో ఉండాలనుకున్న నాయకులు ఏవార్డు తమకు అనుకూలంగా ఉంటుందనేదానిపై ఆరాతీస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్ బరిలో ఉంటారని ముందునుంచి ప్రచారం జరుగుతున్న సురేందర్ గౌడ్, దాకూరి శంకర్, చిట్టిబాబులకు చెందిన స్వంతవార్డుల్లో ప్రస్తుతం వచ్చిన రిజర్వేషన్లు వారి ఆశలపై నీళ్లుచల్లినట్లయింది. ఎందుకంటే సురేందర్‌గౌడ్ స్వంతవార్డు 18 ఎస్సీమహిళలకు రిజర్వుకాగా, దాకూరి శంకర్‌కు చెందిన 1వవార్డు ఎస్సీమహిళలకు, చిట్టిబాబుకుచెందిన 17వవార్డు ఎస్టీలకు కేటాయించారు. ఈపరిస్థితిలో వీరితోపాటు మరికొంతమంది మున్సిపాలిటీ పరిధిలో తమకు అనుకూలంగా ఉన్న ఇతరవార్డులలో నిలిచేందుకు ఇప్పటికే ఆ వార్డులోని తమ క్యాడర్‌తో సంప్రతింపులు జరుపుతున్నారు. ఆవార్డులోనుంచి పోటీలో నిలిచేందుకు గతకొంతకాలంగా సమాయత్తం చేసుకుంటున్న స్థానిక వార్డు కేడర్ నుంచి మాత్రం వ్యతిరేకత ఏర్పడుతున్నట్లు తెలుస్తుంది. తమవార్డుల్లోకి మీరొస్తే.. మేమెక్కడకు వెళ్లాలని ఈపాటికే ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తుంది. తమకు అవకాశం ఇవ్వకుంటే ఊరుకునేదిలేదని, తాము ఇన్ని సంవత్సరాలుగా పార్టీలో కష్టపడుతుంటే, తమని కాదని వేరేవార్డు నాయకులను తమవార్డులలో బరిలో దింపటం సరికాదని, ఈవిషయంలో తగ్గేదే లేదంటూ మొండికేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తంగా ఈపంచాయతీ కాంగ్రెస్‌లో మంత్రి వద్దకు వెళ్తేగాని సర్దుకునే పరిస్థితిలేదు. ఇకపోతే బిఆర్ఎస్ విషయానికి వస్తే, చైర్మన్ బరిలో ఒకే నాయకుడు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అన్నివార్డులలో అధికారపార్టీ అభ్యర్థులకు గట్టిపోటీని ఇచ్చేవారికోసం వెతుకుతున్నారు. కాంగ్రెస్‌లో టిక్కెట్లు దక్కని వారెవరైనా వస్తే, సమర్థుడైన నాయకుడైతే వారిని చేర్చుకుని టికెట్లు ఇవ్వాలనే ఒక ఆలోచనకూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.

ఇకపోతే బిజెపి విషయానికివస్తే మున్సిపాలిటీలో పెద్దగా క్యాడర్ లేకున్నా ఈసారి అన్నివార్డులలో పోటీలో ఉండే అవకాశం ఉంది. మొత్తానికి రిజర్వేషన్లు ఖరారవటంతో చాలామంది తలరాతలు తలకిందులయ్యాయి.





అందోలు-జోగిపేట మున్సిపాలిటీ భవనం

**అందోలు-జోగిపేట మున్సిపాలిటీ వార్డు రిజర్వేషన్లు ఖరారు...**

జిల్లాలోని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇలాకాలోని ఏకైక మున్సిపాలిటీ అయిన అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో వార్డుల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఇందులో మొత్తం ఇరవై వార్డులున్నాయి. ఎస్టీ జనరల్‌కు 17వవార్డు, ఎస్సీ మహిళకు 18వవార్డు, ఎస్సీ జనరల్‌కు 1,3వ వార్డులు, బిసి మహిళలకు 4,10,11వార్డులు, బిసిజనరల్‌కు 13.15,16వార్డులు, ఓసిమహిళలకు 9,19,6,12,5,14వార్డులు, ఓసి జనరల్‌కు 2,7,8,20వార్డులు కేటాయించారు.

## ఈసీ మార్గదర్శకాలతోనే మున్సిపల్ రిజర్వేషన్లు

-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**మెదక్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త;**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల మహిళా రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా లోని మెదక్ మున్సిపాలిటీ లోని 32 వార్డు లు, నర్సాపూర్ మున్సిపాలిటీ లోని 15 వార్డు ల తూప్రాన్ మున్సిపాలిటీలో 16 వార్డులకు రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు రిజర్వేషన్ ఖరారు లో భాగం గా.మున్సిపాలిటీ లకు సంబంధించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేసారు .ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్ , ప్రత్యేక అధికారి సంధ్య,ఆర్డీవోలు , మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్లు ఖరారు..

-రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ

-అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 17, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని అందోల్, జోగిపేట్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, కోహిర్, నారాయణఖేడ్, సదాశివపేట్, సంగారెడ్డి, జహీరాబాద్ మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్‌లు ఖరారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు మాధురి, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండుతో కలిసి గుర్తింపుపొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్ల ఖరారుప్రక్రియను పారదర్శకంగా నిర్వ హించారు. జిల్లాలోని సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 38వార్డులకు, అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డులు, గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 18వార్డులు, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22వార్డులకు, ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18వార్డులకు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డులకు, కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వార్డులకు, నారాయణఖేడ్ మున్సిపల్‌పరిధిలోని 15వార్డులకు, సదాశివపేట మున్సిపల్ పరిధిలోని 26వార్డులకు, జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 37వార్డు స్థానాలకోసం ఎస్‌సి, ఎస్‌సి(మహిళ), ఎస్‌టి, ఎస్‌టి(మహిళ), బిసి(మహిళ), అన్‌రిజర్వుడు, అన్‌రిజర్వుడు(మహిళ) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధనలను అనుసరిస్తూ ఖరారు అయ్యాయని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, అన్‌రిజర్వుడ్ కేటగిరీలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలప్రకారం ఖరారుచేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళలకు రిజర్వ్‌చేసిన వార్డులను డ్రావిధానంలో ఎంపికచేసి ప్రకటించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జడ్పి సిఈవో జానకిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయంలో వార్డుల రిజర్వేషన్ల ఖరారు చేస్తున్న అధికారులు

## సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన డైరెక్టర్



సైన్స్‌ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డైరెక్టర్ నికోలస్

**రామచంద్రాపురం, జనవరి 17, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడింపచేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్-2026ను ఏర్పాట్లుచేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ అధికారులకు సూచించారు. ఈనెల 19నుంచి రామచంద్రాపురం మండలపరిధిలోని కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నందున శనివారం డైరెక్టర్ నికలోస్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంట్రెన్స్, ఎగ్జిట్‌లు, సైనేజీ, ఎగ్జిబిట్ల సంఖ్య, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా ఏర్పాట్లను డైరెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొననున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సౌత్ ఇండియా నలుమూలలనుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులు హాజరవుతారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లుచేయాలని బాధ్యులను ఆదేశించామన్నారు. ప్రతి కమిటీ ఎప్పటికప్పుడు సమన్వయంతో పనులు చేసుకోవాలని సూచించారు. సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ, ప్రింట్ మీడియా కమిటీ కన్వీనర్ ఎండి జాకీర్‌హుస్సేన్, మండల విద్యాధికారులు నాగేశ్వర్‌నాయక్, రాములు, విద్యాసాగర్, విజయకుమార్, వెంకట్, నర్సిములు, అనురాధ, ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## నార్కోటిక్స్ డాగ్స్‌తో విస్తృత తనిఖీలు



గవ్వలపల్లిలో తనిఖీ చేపడుతున్న పోలీసులు

**మెదక్, జనవరి 17, ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట మండలపరిధి గవ్వలపల్లి చౌరస్తాలో గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనకోసం పోలీసులు నార్కోటిక్స్ డాగ్స్‌తో విస్తృతతనిఖీలు చేపట్టారు. కిరాణాదుకాణాలు, టీహోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు తదితర దుకాణాలను తనిఖీచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ నారాయణగౌడ్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తుపదార్థాలు కలిగి ఉన్నా, అక్రమంగా రవాణాచేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జాతీయ రహదారిపై కారు ప్రమాదం

-నుజ్జునుజ్జయిన కారు, ఒకరు మృతి



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు దృశ్యం

**అల్లాదుర్గం, జనవరి 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ముస్లాపూర్‌గ్రామ శివారులో 161వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకవ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇందుకు సంబంధించి పూర్తివివరాల్లోకి వెళితే... కామారెడ్డిజిల్లా పిట్లంమండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన గుడిపల్లి శ్రీధర్‌రెడ్డి (30) హైద్రాబాద్‌లో ప్రైవేటు సంస్థలో ఉద్యోగంచేసుకుంటూ జీవనంసాగిస్తున్నాడన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని స్వగ్రామానికిచేరుకుని బంధుమిత్రులతో కలిసి పండగను జరుపుకుని తిరిగి హైద్రాబాద్‌కు వెళుతున్న క్రమంలో ఉదయం ముస్లాపూర్ వద్ద కారు అదుపుతప్పి బోల్తాపడి శ్రీధర్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. ప్రమాదాన్ని గమనించి స్థానికులు విషయాన్ని పోలీసులకు అందించారు. మృతుడి తండ్రి గోపాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఆసుపత్రికితరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ పేర్కొన్నారు.

## కోర్పోలులో పశువుల పాక దగ్ధం



కోర్పోలులో పశువుల పాక దగ్ధం అయిన దృశ్యం

**చౌటకూరు, జనవరి 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కోర్పోలులో కనగొల్ల బీరయ్యకు చెందిన పశువుల పాక అగ్ని ప్రమాదానికి గురయింది. శుక్రవారం పశువులను, గొర్రెలను మేత మేపించి సాయంత్రం తనకు చెందిన కొటంలో కట్టేసి ఇంటికి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో పశువుల కొటం పూర్తిగా కాలి బూడిదయింది. సంఘటనలో పశువులు, గొర్రెలు స్వల్పగాయాలతో ప్రాణాలనుంచి రక్షించుకున్నాయి. పశువుల పాక పక్కన పశువుల మేతగా వినియోగించుకునేందుకు ఏర్పాటుచేసుకున్న గడ్డివాములోని 200 గడ్డిమోపులు, వ్యవసాయ పనిముట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. పశువుల పాక కాలిపోయినట్లు తెలుసుకున్న గ్రామ పాలన అధికారులు బైండ్ల రమేష్, బాలయ్యలు కొట్టంను పరిశీలించారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కనగొల్ల బీరయ్యకు ఆర్థిక సహాయంచేసి ఆదుకోవాలని సర్పంచ్ బచ్చుగూడెం సునీతాప్రవీణ్‌రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

## చాముండేశ్వరి మాత దర్శనానికి సర్వ సిద్ధం

-మాఘ అమావాస్య ప్రత్యేక పూజలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న పోలీసులు

**ప్రభాతవార్త, జనవరి 17, ప్రభాతవార్త:**

నేడు మాఘ అమావాస్య సందర్భంగా మండల పరిధిలోని చిట్కుల్ గ్రామ శివారులో మాజీరా నది ఒడ్డున వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసామని. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి సంగారెడ్డి, మెదక్, మహారాష్ట్ర, జోగిపేట వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివస్తారని. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు సంతోషంగా గడపాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వారు కోరారు. మాగా అమావాస్య ఎంతో పవిత్రమైనది. ఈ అమావాస్య రోజు మంజీరా నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి తడి బట్టలతో అమ్మవారిని దర్శించుకుంటే వారి కోరికలు నెరవేరుతాయి అని భక్తులు ఆపార నమ్మకాన్ని అధికసంఖ్యలో భక్తులువచ్చి అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన చేసుకోగలరని ఆలయ పూజారి మోతిలాల్‌శర్మ, ప్రభాకర్ శర్మ పేర్కొన్నారు.

## ఎంపిడిఓకు కార్యవర్గం ప్రతిని అందజేసిన సర్పంచులు

**హత్నూర, జనవరి 17, ప్రభాతవార్త:**

హత్నూర మండల సర్పంచుల ఫోరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తీర్మానం ప్రతిని హత్నూర ఎంపీడీవో శంకర్కు శనివారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చార్ల మణిదీప్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె కృష్ణ వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం తరఫున ఎంపీడీవో శంకర్‌కు సన్మానం చేశారు.

## సర్పంచిని సన్మానించిన ఆరోగ్య సిబ్బంది

**చౌటకూరు, జనవర 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోసని ఉప్పరిగూడెం గ్రామ సర్పంచ్ గొల్ల మల్లేశంను శనివారం ఆరోగ్య సిబ్బంది పంచాయితీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలకు సహకారం అందిస్తూ ఉండాలని వైద్య సిబ్బంది సర్పంచ్‌తో వినతి చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అనుసూయ, ఆశా వర్కరర్ భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకుఉ శివకుమార్ సాగర్, మహేందర్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పదవి బిసి మహిళలకే

**మెదక్ టౌన్ జనవరి 17, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం అయిన మెదక్ పట్టణం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రా పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేశారు. పట్టణంలోని 32 వార్డులలో ఒకటవ వార్డుఎస్సీ మహిళా రెండవ వార్డు ఎస్టీ జనరల్,3 వ వార్డు జనరల్ మహిళ, 4వవార్డు జనరల్ మహిళ,5 వ వార్డు జనరల్,6 వ వార్డు జనరల్ 7 వ వార్డు బీసీ మహిళ 8 వ వార్డు బీసీ మహిల 9 వ వార్డు జనరల్ 10వ వార్డుజనరల్ మహిళ,11వ వ వార్డు బీసీ మహిళ,12 వ వార్డు బీసీ మహిళ,13వ వార్డు ఎస్సి మహిళా,14వ వార్డు మహిళ జనరల్ 15వ వార్డు బీసీ జనరల్, 16వ వార్డు బీసీ జనరల్,17.వ వార్డు జనరల్ మహిళ, 18 వ వార్డు ఎస్సీ జనరల్, 19 వ వార్డు జనరల్ 20 వ వార్డు బీసీ జనరల్ ,21 వ వార్డు బీసీ మహిళ, 22 వ వార్డు జనరల్ ,23 వ వార్డు జనరల్ మహిళ, 24 వ వార్డు బీసీ జనరల్ 25 వ వార్డు బీసీ జనరల్, 26 వ వార్డు ఎస్సీ జనరల్ ,27 వ వార్డు జనరల్ మహిళ, 28 వ వార్డు జనరల్ మహిళ, 29 వ వార్డు బీసీ జనరల్ 30 వ వార్డు జనరల్ ,31 వ వార్డు జనరల్, 32 వ వార్డు జనరల్‌గా ఖరారు అయ్యాయి.

## మున్సిపల్‌లో వార్డుల రిజర్వేషన్ల ఎంపిక

**గజ్వేల్, జనవరి 17, ప్రభాతవార్త:**

త్వరలో జరగబోయే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల రిజర్వేషన్లను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రా పద్ధతిలో ఎంపిక చేయడం జరిగింది. వివిధ పార్టీల నాయకుల సమక్షంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు ఉండగా 1వ వార్డు ఎస్సీ మహిళ, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు బిసి జనరల్, 4వ వార్డు బిసి జనరల్, 5వ వార్డు జనరల్ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు జనరల్, 8వ వార్డు ఎస్టీ, 9వ వార్డు జనరల్, 10వ వార్డు ఎస్సీ జనరల్, 11వ వార్డు బిసి మహిళ, 12వ వార్డు జనరల్, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ వార్డు జనరల్ మహిళ, 15వ వార్డు జనరల్ మహిళ, 16వ వార్డు బిసి మహిళ, 17వ వార్డు బిసి మహిళ, 18వ వార్డు బిసి జనరల్, 19వ వార్డు బిసి జనరల్, 20వ వార్డు జనరల్ స్థానాలను డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది. డ్రా తీసే సమయంలో కలెక్టర్ కార్యాలయం వద్ద వివిధ పార్టీల నాయకుల సందడి నెలకొంది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహకం వార్డుల రిజర్వేషన్‌తో మరింత పుంజుకుంది. నాయకులు తమ తమ వార్డులలో ఇప్పటికే ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తంమీద రెండుమూడు రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ పడే అవకాశం ఉందని సమాచారం.

## జిఎంఆర్‌కు ప్రసాదం అందించిన బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్, జనవరి 17, ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాదల్గామ నాగేష్ శబరిమల యాత్ర ముగించుకుని జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి, శబరిమలప్రసాదాలను అందించారు. వాటితోపాటుగా మున్సిపల్ 4వ వార్డ్ అధ్యక్షులు శ్రీకాంత్, 8వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారాం, కాశీనాథ్ మందిర పాలక మండలి సభ్యులు శివాజీ,నాయకులు రవి తదితరులు ఉన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారు

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త:**

ప్రస్తుతం జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆయా మున్సిఫల్ ఎన్నికల్లో చైర్మన్‌ల, వార్డు నిజర్వేషన్ వివరాలను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో బాగంగా నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో నర్సాపూర్ మున్సిఫలన చైర్మన్ రిజర్వేషన్ తో పాటు 15 కౌన్సిలర్ ల వార్డులు ఉండగా ఈ 15 వార్డుల రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేశారు. ఈ మేరకు నర్సాపూర్ మున్సిఫలన చైర్మన్ పదవికి అన్‌రిజర్వ్‌డ్ మమిళకు కేటాయించారు. అంతేగాక వార్డు ల వారిగానిజనేకవషఖ లు నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డు కౌన్సిలర్ స్థానానికి ఎస్సీ మహిళకు రిజర్వేషన్ కేటాయించగా 2 వ వార్డుకు అన్ రిజర్వుడ్ జెనరల్, 3 వ వార్డుకు బీసీ మహిళ 4 వ వార్డ్ అన్ రిజర్వ్ మహిళ, 5 వ వార్డ్ అన్ రిజర్వ్ మహిళా, 6 వ వార్డుకు బీసీ జనరల్, 7 వ వార్డుకు అన్ రిజర్వుడ్ జెనరల్, 8 వ వార్డుకు బీసీ జనరల్, 9వ వార్డుకు అన్ రిజర్వ్ జనరల్, 10 వ వార్డుకు ఎస్టీ జనరల్, 11వ వార్డుకు ఎస్సీ జనరల్, 12వ వార్డుకు బీసీ మహిళ, 13 వార్డుకు అన్ రిజర్వుడ్ జనరల్, 14వ వార్డుకు అన్ రిజర్వుడ్ మహిళా, 15 వార్డుకు అన్ రిజర్వుడ్ మహిళా కు రిజర్వేషన్లు కేటాయించారు. అయితే నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ కు అన్ రిజర్వుడ్ జనరల్ మహిళకు కేటాయించారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జక్కపల్లి పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ స్వాతి తెలిపారు. ఈ ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతిలో 100సీట్లు ఖాళీగా ఉండగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 28 నుండి వచ్చేనెల 28 వరకు ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ నెలలో ప్రవేశపరీక్ష ఉంటుందని ఇన్చార్జి ప్రిన్సిపల్ స్వాతి తెలిపారు.

# వేడెక్కిన హుస్నాబాద్ రాజకీయం

-ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు...
-ఎస్సీ జనరల్‌కు చైర్మన్ పీఠం...
-వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు...

**హుస్నాబాద్ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడంతో హుస్నాబాద్ పట్టణంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సి జనరల్‌కు కేటాయించారు. పట్టణంలో 20వార్డులకుగాను 6వార్డులు జనరల్ మహిళలకు, 4వార్డులు జనరల్ అభ్యర్థులకు, ఎస్టీలకు ఒకటి, బీసీ జనరల్3, బీసీ మహిళ2, ఎస్సీ జనరల్2, ఎస్సీ మహిళలకు 2 వార్డుల చొప్పున కేటాయించారు. కేటాయించిన రిజర్వేషన్లకు అనుగుణంగా ఆయారాజకీయపార్టీల తరపున ఎన్నికల్లో పోటీచేసేందుకు ఆశావాహులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తమకు అనుకూలంగా ఉన్న వార్డులను ఎంపిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. తమ అనుచరులు మద్దతుదారులతో సంప్రతింపులు జరుపుతున్నారు. పట్టణంలో మొత్తము 19,227మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళలు 9873, పురుషులు9348, ఇతరులు6 ఉన్నారు.

**పార్టీ టికెట్ల కోసం ఆశావహుల ఆరాటం..!**

మున్సిపాలిటీ ఎన్నికలకు సంబందించిన రిజర్వేషన్‌లను రాష్ట్ర ప్రభుత్వం శనివారం రోజున విడుదల చేసింది. మున్సిపాలిటీ పీఠం పై తమ పార్టీ జెండా పాగావేసేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే ఎత్తులకు పై ఎత్తులను వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఏ వార్డులో ఏ అభ్యర్థి నిలబడితే గెలుస్తారో అధికార, ప్రతిపక్ష పార్టీలు నిమగ్నమయ్యారు. ఇప్పటికే సోషల్ మీడియా, అభ్యర్థులకు తెలియనివ్యక్తుల నుండి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో గెలుపు గుర్రాల సర్వే ను నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తెలుస్తోంది. ఆయా వార్డులో అభ్యర్థి ప్రవర్తన, పరిచయాలు, ప్రత్యర్థి కన్నా ఎక్కువ ఖర్చు పెట్టగలడా ఒకవేల పార్టీ నుండి బి ఫామ్ (టికెట్) ఇస్తే గెలుస్తాడా లేదా వంటి విషయాలపై లోతుగా సర్వే చేస్తున్నట్లు సమాచారం. గెలుపు గుర్రాలకు టికెట్ ఇస్తేనే మున్సిపాలిటీపై తమ పార్టీ జెండా పాగ ఉంటుందని ఆ దిశగా నాయకులు ఆలోచిస్తూ అడుగులు వేస్తున్నారు. పార్టీని నమ్ముకుని చాలా రోజుల నుండి పార్టీకి సేవ చేస్తున్నామని పార్టీ ఏ పిలుపునిచ్చిన పనిచేస్తూ మా వార్డులో ప్రజల మద్దతు పుష్కలంగా మాకే ఉందని, సంవత్సరం నుండి వార్డులో ఎన్నో కార్యక్రమాలకు హాజరు కావడంతో పాటు ఆర్థిక సహాయకారాలు అందిస్తూ ప్రజల మధ్యలో ఉన్నామని మాకే పార్టీ టికెట్ ఇవ్వాలని నేతలముందుకు నాయకులతో ఆశావహులు పావులు కదుపుతున్నారు. కొన్నివార్డుల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలో సైతం ఇద్దరు ముగ్గురు ఆశావహులు వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. సంవత్సరంనుండి ఎదురుచూస్తున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో తాము కూడా ఫోటీలో ఉన్నామంటూ తమకు మద్దతు ఇవ్వాలని ఇప్పటికే ఆయా వార్డులో యువత, ముఖ్యులతో ఇప్పటికే ఆశావహులు లోలోపల సమావేశాలను నిర్వహించుకున్నారు.





హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం దృశ్యం

**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు... జాతీయ మాలమహానాడు నియోజకవర్గ ఇంచార్జీ ఆరె కిషోర్...**

హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ పీఠం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించడం పట్ల జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆరె కిషోర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కిషోర్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన మంత్రి రాజకీయ ప్రలోభాలకు లోనవకుండా హుస్నాబాద్ మున్సిపల్ పీఠం ఎస్సీలకు కేటాయించడం అభినందనీయమైన విషయమన్నారు. వచ్చిన అవకాశాన్ని దళిత బహుజనులు సద్వినియోగం చేసుకోవడంతోపాటు అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకల సాకారం..

-ఇందిరమ్మ ఇల్లు భూమిపూజలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 17, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకల సాకారం అవుతుందని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని ఇందిరమ్మ ఇల్లు భూమిపూజ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఐదులక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషిచేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్‌శాఖ అధికారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పట్టణంలోని 11వవార్డులో రింగురోడ్డుకోసం 100ట్రాన్స్‌ఫారమ్ కోసం భూమిపూజ చేయడం జరిగింది. అలాగే మంగళపేట్‌లోని అంగన్వాడి పాఠశాలను సందర్శించి పిల్లలతో మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వాధికారులు హౌసింగ్ అధికారులు పట్టణ పెద్దలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జనవరి 17, ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ మండల పరిధిలోని హనుమంత్ రావు పేట్ గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల 8వ తరగతి చెందిన కుమ్మరి భవాని విద్యార్థినికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ ను లయన్స్ క్లబ్ చర్టేడ్ ప్రెసిడెంట్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వారితో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మెన్ చంద్ర శేఖర్,వెంకట్ రావు,రవి కుమార్, అబ్బర్ అహ్మద్ అమిద్, జైపాల్ రెడ్డి, పరమేశ్వర్, సామెల్, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు

**గజ్వేల్, జనవరి 17 (ప్రభాతవార్త):**

ఈనెల 23న గజ్వేల్ సమీకృత మార్కెట్‌లో మెగా హెల్త్ క్యాంపును నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్నట్లు ఆపన్న హస్త మిత్రబృందం సభ్యులు తెలిపారు. అంతేకాకుండా రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ హైద్రాబాద్‌కు చెందిన 250మందికి 250యూనిట్ల రక్తనిధిని సేకరించి సమర్పించాలని లక్ష్యంతో ముందుకువెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆపన్నహస్త మిత్ర బృందం ద్వారా 118వ సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేద్దాం

-రాధారం రాజలింగం

**సిద్దిపేట అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త:**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ ప్రధాన రాజకీయపార్టీలకు ధీటుగా బరిలోకి దిగనుందని గ్రేటర్ హైదారాబాద్ జనసేనపార్టీ అధ్యక్షులు, ఉమ్మడిమెదక్ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి రాధారం రాజలింగం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్‌లో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు రెండు తెలుగురాష్ట్రాలు రెండు కళ్లవంటివన్నారు. పవన్‌కళ్యాణ్‌కు తెలంగాణరాష్ట్రంపై ప్రత్యేక అభిమానం ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేనపార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ రాష్ట్ర చైర్మన్ మండపాక కావ్య, సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి పవన్, జూబ్లీహిల్స్ పిఓసిమెంబర్ సానది రమేష్‌కుమార్, బండిపల్లి జమున, కృష్ణ, సాయి, శివ, పర్శరాములు, మల్లేశం, ప్రశాంత్, రమేష్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ

**కోహెడ, జనవరి 17, ప్రభాతవార్త :**

మండలపరిధిలోని కూరెళ్ల, తంగళ్లపల్లి, బస్వాపూర్ గ్రామాల శివారులో ఈనెల 18న నిర్వహించే శ్రీ ప్రతాపరుద్ర సింగరాయ జాతర కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి సంబంధితశాఖ అధికారులు, సర్పంచ్‌లను కోరారు. శనివారం ఆయన శ్రీ ప్రతాపరుద్ర సింగరాయ జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో కిష్టయ్య, మండల రెవెన్యూ పరిశీలకులు సురేందర్, ఎల్లయ్య, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు


-మున్సిపల్ చైర్మన్ పదవిని జనరల్ మహిళకు

**సంగారెడ్డి మున్సిపాలిటి జనవరి 17, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డులకు రిజర్వేషన్లను శనివారం అధికారులు ఖరారు చేశారు. 1వ వార్డు బీసీ జనరల్, రెండవ వార్డు జనరల్ మహిళ, మూడవ వార్డు ఎస్సీ జనరల్, నాలుగో వార్డ్ ఎస్సీ జనరల్, 5వ వార్డు మహిళ జనరల్, ఆరవవార్డు బీసీ జనరల్, ఏడవ వార్డు బిసి జనరల్ ,ఎనిమిదో వార్డు బీసీ జనరల్ ,9వ వార్డు బీసీ మహిళ ,10వ వార్డు జనరల్ ,11 జనరల్,12 జనరల్, 13 ఎస్సీ మహిళా, 14 జనరల్, 15 జనరల్ మహిళ, 16 జనరల్, 17, 18, 19,20, 21, జనరల్ మహిళలకు కేటాయించారు. 22 జనరల్, 23 బిసి జనరల్, 24 జనరల్ మహిళ, 25 జనరల్ మహిళ, 26 జనరల్, 27 బి సి మహిళా, 28 బీసీ మహిళ, 29 ఎస్సీ జనరల్, 30 బీసీ మహిళ ,31 జనరల్ ,32 జనరల్ మహిళ ,33 ఎస్టీ జనరల్ , 34 జనరల్ ,35 ఎస్సీ మహిళ, 36 బిసి మహిళ ,37 బీసీ జనరల్ ,38 జనరల్ స్థానాలను ఖరారు చేశారు. శనివారం ఆదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగన గుర్తింపు పొందదిన రాజకీయ పార్టీల సమావేశంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవిని జనరల్ మహిళకు కేటాయించారు.

# బండ మీది జాతర ఏర్పాట్లు పూర్తి

-సంవత్సరానికి ఒక రోజే దత్తాత్రేయ దర్శనం



జాతరకు ముస్తాబైన ఆలయం

**నంగునూర్, జనవరి 17, ప్రభాతవార్త:**

ప్రతియేటా మాఘఅమావాస్య రోజున జరిగే జాతరకు మండల పరిధిలోని పాలమాకులలో వెలసిన దత్తాత్రేయ స్వామి ఆలయం ముస్తాబైంది. నాలుగు గ్రామాల శివారులో ఉన్న ఈ ఆలయాన్ని సంవత్సరానికి ఒకరోజు మాత్రమే తెరిచి అదేరోజు సాయంత్రం మూసివేయడం ఆలయ ప్రత్యేకత. గుడి ఆవరణలో హరినామం ఆకారంలో ఉన్న పవిత్రగుండం ఎత్తైనగుట్టపై ఉండడం ఇక్కడి ప్రత్యేకత. జిల్లాలో ఉన్న ఏకైక దత్తక్షేత్రం కావడంతో భక్తులు ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా మారింది. ఆదివారం జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ధర్మకర్తలు చీకోటి దత్తయ్య, శ్రీకాంత్‌లు తెలపారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

మండల పరిధిలోని పాలమాకుల గ్రామ సరిహద్దులో ప్రోగ్రాం విస్తీర్ణంతో ఉన్న బండపై వేల సంవత్సరాల కిందట మునులు తపస్సు చేయడంతో ఈబండను మునులబండగా పిలుస్తారు. ఈప్రాంతంలో తపస్సుచేసిన మునులు ఇక్కడ దత్తాత్రేయ విగ్రహాన్ని ప్రతిష్టించి నిత్యం పూజలు చేసేవారని గ్రామస్తులు తెలిపారు. కాలక్రమంలో ఆలయం శిథిలావస్థకుచేరడంతో వందల సంవత్సరాల కిందట పాలమాకుల గ్రామానికి చెందిన చీకోటి దత్తయ్యగుప్త ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి నుంచి ప్రతి యేటా మాఘా అమావాస్యరోజున ఆలయ నిర్మాణకర్తలు ఆలయాన్ని తెరిచి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించి జాతరను ప్రారంభిస్తారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు సమీప మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. చీకటి పడగానే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని మూసివేస్తారు తిరిగి స్వామి వారిని దర్శించుకోవాలంటే సంవత్సరం వరకు వేచి చూడాల్సిందే!.

**ఆలయ ప్రత్యేకత...**

నాలుగు గ్రామాల సరిహద్దులో ఉన్న దత్తాత్రేయ ఆలయానికి తూర్పు దిశలో పాలమాకుల ఉత్తర రాజగోపాల్‌పేట, దక్షిణం వైపున వెంకటాపూర్, పడమర ముండ్రాయి గ్రామాలున్నాయి. ఆలయం పక్కనే బండరాల్లో మధ్యన స్వామివారి నామం ఆకారంలో ఉన్న విష్ణు బ్రహ్మ శివగుండం లక్ష్మీ సరస్వతి పార్వతి గుండంగా పిలువబడే కొలను ఉంది. అనారోగ్యంతో ఉన్నవారు గుండంలో స్నానంచేసి ఆలయం వద్ద ఇరవై ఒక్క రోజులు నిద్రిస్తే వ్యాధులు నయమైతాయని సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని నమ్మకం ఉంది. ఆలయ వెనక భాగంలో రాజగోపేల్‌పేట గ్రామ సరిహద్దులో ఎత్తైన గొబ్బెడిగుట్ట ఉంది. దీనిపై ఎక్కి చూస్తే చిన్నకోడూరు మండలంలోని శనిగరం చెరువు కనిపించడమే కాకుండా ప్రకృతి అందాలతో సుందర దృశ్యాలు కనిపించి కనువిందు చేస్తాయి

**మహిమగల అష్టలక్ష్మీ అమ్మవారు...**

కొన్ని సంవత్సరాల కిందట దత్తాత్రేయ ఆలయానికి సమీపంలో ఏలవుశయ్య అనే భక్తుడు అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ పూజలుచేస్తే సకలశుభాలు కలుగుతాయని మహిళల నమ్మకం. ప్రతిసంవత్సరం జాతర సమయంలో దత్తాత్రేయుని దర్శనం అనంతరం అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

-రాజారాంతండా సర్పంచి మణిరాంనాయక్

**కంగ్టి, జనవరి 17, ప్రభాతవార్త:**

పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని మండలపరిధిలోని రాజారాంతండా సర్పంచి మణిరాంనాయక్ అన్నారు. శనివారం మండలపరిధిలోని రాజారాంతండాలో మహిళలకు సర్పంచి మణిరాంనాయక్ ఇందిరమ్మ చీరలను పంపిణీచేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచి ఖీరునాయక్, పల్వ పర్సరామ్, మాజీ ఎంపిటిసిసభ్యులు శాలిబాయి తనయుడు జీవన్‌జాదవ్, రాంకిషన్, బాబూషింగ్, బలదేవ్, బ్యాంక్‌మిత్ర గోపాల్, మిట్టునాయక్, కిషన్, ప్రమీల పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 17, ప్రభాతవార్త:**

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో హిందూ శ్మశానవాటికలో 70లక్షల రూపాయలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ ఇంజనీరింగ్‌విభాగ ఈఈ సురేష్, ఏఈ శివ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మిగిలి ఉన్న దోబీఘాట్, ఎలక్ట్రికల్ లైటింగ్, హిందూశ్మశానవాటిక పక్కన ఉన్న మరో హిందూశ్మశానవాటికలో పనులను త్వరలోనే ప్రారంభించనున్నామని కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో సుంకు స్వామి, సుంకు శ్రీనివాస్, రాజు, బేగరి బాలరాజు, సుంకు నర్సింహా, దినేష్, సిఎం మల్లేష్ పాల్గొన్నారు.

## సాయిలుకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**కల్హేర్, జనవరి 17, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని ఖానాపూర్(కే) గ్రామానికిచెందిన పోస్ట్‌మ్యాన్ ఎరుకల సాయిలు, కిష్టాపూర్ గ్రామానికిచెందిన దాడే ఎల్లయ్యలు మరణించినట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మృతుల ఇళ్లకు చేరుకుని వారి భౌతికకాయాలకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేతోపాటు మాజీ జడ్పిటిసి సభ్యులు నరసింహారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామ్‌సింగ్, మాజీ సర్పంచి పండరి, గోపాల్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ రామ్‌రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బాలరాజు, నాయకులు హనుమాండ్లు తదితరులు ఉన్నారు.

## మైనర్లకు బైక్ ఇస్తే జైలుకే

-తల్లిదండ్రులకు ఖేడ్ పోలీసులు హెచ్చరిక

**నారాయణఖేడ్, జనవరి 17, ప్రభాతవార్త:**

తమ పిల్లలు ఏడుస్తున్నారనో.. అడిగింది ఇవ్వలేదనో.. మారాం చేస్తున్నారనో మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులను బాద్యులను చేసి జైలుకు పంపడంజరుగుతుందని నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ రావుల శ్రీశైలం తెలిపారు. పిల్లల సరదా కోసం మైనర్లకు వాహనాలు ఇస్తున్నారా .. మీరు చేసే చిన్న పొరపాటే ఇతరులనుకూడా ఇబ్బంది పాలు చేస్తున్నది. మైనర్లు వాహనాలు వారు నడపడం కాక ఇతరులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మైనర్ వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే ..ఆ తల్లిదండ్రులదే భాద్యత. వారు కూడా జైలుకువెళ్ళక తప్పదు అంటూ ఖేడ్‌పోలీసులు తల్లిదండ్రులకు సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

-హుస్నాబాద్ సీఐ కోండ్ర శ్రీనివాస్

**హుస్నాబాద్ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త**

వాహనదారులు ట్రాఫిక్ నిబందనలు పాటించాలని హుస్నాబాద్ సీఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని పందిల్ల గ్రామంలో వాహణదారులు, ప్రజలకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సజీవంగా చేరుకోండి అనే నినాదంతో రోడ్డు సేఫ్టీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న సిఐ రవికుమార్

**గజ్వేల్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు సురక్ష, రహదారి భద్రత అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గజ్వేల్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ గురించి గజ్వేల్ సిఐ రవికుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రైటింగ్, డ్రాయింగ్, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సిఐ రవికుమార్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరం అన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు నేర్చుకున్న ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి తల్లిదండ్రులకు తెలియపరచాలని సూచించారు.

## వేగం వద్దు-క్షేమంగా ఇల్లు చేరడమే ముద్దు

**కల్హేర్, జనవరి 17, ప్రభాతవార్త:**

సురక్షితంగా ఇల్లు చేరడమే లక్ష్యంగా పెట్టుకుని రోడ్డుపై వాహనాలను నిదానంగా తోలాలని ఎస్ఐ రవిగౌడ్ సూచించారు. అరైవ్ అలైవ్ పేరిట నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని బాచేపల్లిలో వాహనచోదకులకు అవగాహన కల్పించడంతోపాటు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచనపోటీలు నిర్వహించారు. ట్రాఫిక్‌రూల్స్ పాటి స్తామని విద్యార్థులు, వాహనచోదకులతో ఎస్ఐ రవిగౌడ్ ప్రతిజ్ఞ చేయించారు.

## మున్సిపాలిటీలో త్రిముఖ పోటీ

**గజ్వేల్, జనవరి 17, ప్రభాతవార్త:**

త్వరలో జరగబోయే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా త్రిముఖ పోటీ ఉండనుంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండడంతో బిఆర్ఎస్ పార్టీకి కొన్ని సీట్లు అనుకూలంగా రాగా, కేంద్రంలో బిజెపిపార్టీ ఉండడంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో నిలబడే బిజెపి అభ్యర్థులు ప్రచారంలో సైతం ముందంజలో ఉండగా, అధికార కాంగ్రెస్‌పార్టీ తమ అభ్యర్థులను బరిలో నిలిపి గెలిచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మున్సిపల్‌లో విలీనం కావడంతో పట్టణంలో ఉన్న 6వార్డులు తగ్గడంతో ఆశావహులు అధికసంఖ్యలో పోటీ చేయనున్నారు. ఏ పార్టీకి నాలుగైదు సీట్లు రావడం కష్టంగా మారనుంది. వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఫాం అందకపోతే స్వతంత్ర అభ్యర్థులు పోటీచేసే అవకాశం లేకపోలేదు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధీమాతో ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ రానున్న మూడు సంవత్సరాలు తామే అధికారంలో ఉంటామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని, ధీమాతో అభ్యర్థులు బరిలో దిగుతున్నారు. బిజెపి సైతం కేంద్ర నిధులతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని, నరేంద్రమోడి నాయకత్వాన్ని సాధారణప్రజలుసైతం కోరుకుంటున్నారని, బరిలో దిగేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఏ పార్టీకి చైర్మన్ అయ్యే అవకాశం లేకపోవడంతో స్వతంత్ర అభ్యర్థులే తమ పార్టీలకు శ్రీరామరక్షగా నిలువనున్నారు. ఏదిఏమైనా గతంలో కంటే ఈసారి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో త్రిముఖ పోటీ గట్టిగా ఉండనుంది.

## పండరిపూర్‌కు పయనమైన దిండి పాదయాత్ర

-పాదయాత్రికులకు వీడ్కోలు పలికిన ఎంపి సురేష్‌శెట్కార్



నాగల్‌గిద్ద నుంచి పండరిపూర్‌కు బయలుదేరిన దిండి పాదయాత్రికులు

**నాగల్‌గిద్ద, జనవరి 17, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మహారాష్ట్రలోని పండరిపూర్ క్షేత్రానికి శనివారం భక్తులు పాదయాత్ర (దిండి పాదయాత్ర)గా స్వామివారిని స్మరిస్తూ రాజ్ కరండి మహారాజ్ ఆధ్వర్యంలో బయలుదేరారు. 10రోజులపాటు పాదయాత్ర ద్వారా పండరిపూర్‌కు చేరుకుని స్వామివారిని దర్శించుకుంటారు. పాదయాత్రికులకు ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్, ప్రణాళికాసంఘం ఉమ్మడిమెదక్ జిల్లా మాజీ సభ్యులు నగేష్‌కుమార్‌శెట్కార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్‌శెట్కార్, నాయకులు, భక్తులు వీడ్కోలుపలికారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన



ప్రజలతో మాట్లాడుతున్న సిఐటియు కౌన్సిల్ సభ్యులు గోపాలస్వామి

**మిరుదొడ్డి, జనవరి 17, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్యులు గోపాలస్వామి అన్నారు. మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి జాతాలో శనివారం పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మద్దెల అంజయ్య, పారిశుధ్య కార్మికులు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలు విడుదలచేయాలి



టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తొగుట, జనవరి 17, ప్రభాతవార్త:**
2023 జూలై మాసం డిఏ ప్రకటించి ప్రభుత్వం రాష్ట్ర ఉద్యోగులకు ఎంతో కృషి చేస్తున్నట్లు ప్రకటించుకుందని ఇంకా ఇప్పటివరకు నాలుగు డిఏలు ప్రకటించాల్సి ఉందని వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం 2026 క్యాలెండర్‌ను తొగుట కాంప్లెక్స్ హెచ్‌ఎం ఉపేందర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ ప్రతినిధులు బాలరాజు, మోహన్, అన్నపూర్ణ, నాగలక్ష్మీ, కవిత, మేఘమాల, విశ్వరూపచారి, శ్రీనివాస్, శంభురెడ్డి, లక్ష్మయ్య, రాజు, రామాచారి, బాల ఎల్లయ్య, శ్రీనివాసు, బ్రహ్మచారి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలి

-ఎంఈవో కొత్త రాజిరెడ్డి



ఖో-ఖో జట్ల శిక్షణ ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

**సిద్దిపేట అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త:**
రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని ఎంఈవో కొత్త రాజిరెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని కెవిఆర్‌ఎస్ జిల్లా పరిషత్ చింతమడక పాఠశాలలో గత వారంరోజుల నుంచి ఉమ్మడిమెదక్ జిల్లా సబ్‌జూనియర్ ఖో-ఖో జట్ల శిక్షణశిబిరం ముగింపు సమావేశంలో ఆయన శనివారం పాల్గొని మాట్లాడారు. ఈనెల 18నుంచి 21వరకు నారాయణరావుపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయిపోటీలలో విజేతలుగా నిలువాలన్నారు. విద్యార్థులు, విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి జంగాపల్లి వెంకట నరసయ్య, గ్రామ సర్పంచ్ మోతుకు లతశంకర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచి శివకుమార్, ఉమ్మడిమెదక్ జిల్లా ఖో-ఖోసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యక్షులు పన్యాల రామేశ్వర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కదుర్ల హరికిషన్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కడకంచి ఉప్పలయ్య, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకటస్వామిగౌడ్, శిక్షకులు మల్లేశం, అశ్విని, లక్ష్మణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

-108 ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజరు సంపత్



సిబ్బందితో మాట్లాడుతున్న ప్రోగ్రాం మేనేజరు సంపత్

**హుస్నాబాద్ టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:**
108,102,1962 సిబ్బంది ప్రజలకు మెరుగైనసేవలు అందించాలని 108 ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజరు బోయిని సంపత్ అన్నారు. శనివారం హుస్నాబాద్ క్లష్టర్‌లో ఉన్న 108,102,1962 వాహనాలకు తమసిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వాహనాలలో ఉన్న వసతులు పరిశీలించడంతోపాటు సిబ్బంది పనితీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సిబ్బంది ప్రజలతో మమేకమైన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సరైన సమయంలో ఆసుపత్రులకు తరలించడంతోపాటు మార్గంమధ్యలో వైద్యులసలహా మేరకు వైద్యంచేయాలని సూచించారు. కార్యక్రమంలో 108సిబ్బంది రాజిరెడ్డి, రాజు, జగన్, రాజు, 102శ్రీధర్, 1962 ప్రవళిక, శ్రీనివాస్‌రెడ్డి, సృజన్‌తోపాటు తదితరులు ఉన్నారు.

# నాలుగు మున్సిపాలిటీలలో వార్డు రిజర్వేషన్ల ఖరారు

-జిల్లాలోని 5 మున్సిపల్ చైర్మన్ పీఠాల రిజర్వేషన్లు ఖరారు
-సిద్దిపేటకు మినహాయింపు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోరులో భాగంగా జిల్లాలోని 5 మున్సిపాలిటీల చైర్మన్ పీఠం కోసం రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. జిల్లాలో సిద్దిపేట మున్సిపాలిటీ మినహాయించి గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. సిద్దిపేట మున్సిపాల్ పాలకవర్గం పదవీకాలం మే నెల మొదటివారంలో ముగియనుండడంతో ఈ మున్సిపల్‌కు ఎన్నికలు నిర్వహించడం లేదు. జిల్లాలో 5 మున్సిపాలిటీల చైర్మన్ పీఠం రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. సిద్దిపేట బిసి జనరల్, హుస్నాబాద్ ఎస్సీ జనరల్, గజ్వేల్ బిసి మహిళ, దుబ్బాక బిసి మహిళ, చేర్యాల ఎస్సీ మహిళకు కేటాయించారు. అలాగే హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 20వార్డులు, గజ్వేల్ 20, దుబ్బాక 20, చేర్యాల 12వార్డులకు రిజర్వేషన్లు ఖరారుచేశారు.



గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం

**చేర్యాలలో...**
చేర్యాల మున్సిపాలిటీలోని 12 వార్డులలో ఎస్సీ మహిళ 1, ఎస్సీ జనరల్ 1, ఎస్టీ 1, జనరల్ మహిళ 4, జనరల్ 2, బిసి జనరల్ 2, బిసి మహిళ 1 చొప్పున వార్డులను కేటాయిస్తూ రిజర్వేషన్లు ఖరారుచేశారు.

**గజ్వేల్‌లో...**
గజ్వేల్ మున్సిపాలిటీలోని 20వార్డుల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. జనరల్ 4, ఎస్సీ మహిళ 1, ఎస్టీ 1, ఎస్సీ జనరల్ 1, బిసి జనరల్ 4, జనరల్ మహిళ 6, బిసి మహిళ 3 చొప్పున వార్డులను కేటాయిస్తు రిజర్వేషన్లు ఖరారుచేశారు.

**హుస్నాబాద్‌లో...**
హుస్నాబాద్ మున్సిపాలిటీలో 20వార్డుల రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్టీ 1, ఎస్సీ జనరల్ 2, ఎస్సీ మహిళ 2, బిసి జనరల్ 3, బిసి మహిళ 2, జనరల్ 4, జనరల్ మహిళ 6 వార్డులను కేటాయిస్తూ రిజర్వేషన్లు ఖరారుచేశారు.

**దుబ్బాకలో...**
దుబ్బాక మున్సిపాలిటీలోని 20వార్డుల రిజర్వేషన్లు ఖరారుచేశారు. ఎస్టీ 1, ఎస్సీ 3, బిసి 6, జనరల్ 10చొప్పున వార్డులకు రిజర్వేషన్లు ఖరారు చేశారు.

**కలిసిరాని మున్సిపల్ చైర్మన్ పీఠం రిజర్వేషన్లు...**
**తలలు పట్టుకుంటున్న నాయకులు...**
**జిల్లాలో జనరల్‌కు దక్కని మున్సిపల్ పీఠం...**
త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠంపై ఆశలుపెట్టుకున్న నాయకులకు రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో తలలు బాదుకుంటున్నారు. ఈసారైనా రిజర్వేషన్లు అనుకూలించకపోతాయా అని ఇంతకాలం ఎదురుచూసిన ఆశావహులకు మళ్లీ నిరాశే మిగిలింది. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మున్సిపల్‌చైర్మన్ పీఠాలలో రిజర్వేషన్లు అనుకూలంగా వస్తే బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపినుంచి బరిలోకి దిగాలని నాయకులు కన్న కలలు పగటికలలుగానే మిగిలిపోయాయి. జిల్లాలో బిఆర్‌ఎస్‌కు గట్టిపట్టు ఉండడంతో మున్సిపల్ చైర్మన్ పీఠం రిజర్వేషన్లు కలిసి వస్తే బరిలోకి దిగాలని ఆశించిన నాయకులు నిరాశకు గురవుతున్నారు.

## సూర్యాతండాకు వెళ్లాలంటే నరకమే



కంకర తేలిన సూర్యాతండాకు వెళ్లే రోడ్డు దృశ్యం

**సిర్గాపూర్, జనవరి 17, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సూర్యాతండాకు వెళ్లాలంటే సర్కస్ ఫీట్లు చేయక తప్పని దుస్థితి నెలకొంది. తండాకుగల రోడ్డు పూర్తిగా కంకర తేలిపోయి ప్రయాణానికి ఆస్కారం లేకుండా పోయింది. ఈ రోడ్డుపై ప్రయాణించిన వాహనం టైర్లలో గాలి తేలిపోవడం, కంకర తేలిపోవడంతో తరుచూ వాహనాలు ప్రమాదాలకు గురికావడం సర్వసాదారణంగా మారిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాసర్ నుంచి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యాతండాకు మధ్యలో దేవిసింగ్‌తాండా, చందర్‌తాండాలు సైతం ఉన్నాయి. ఆయాతండాలకు వెళ్లేందుకు వాహనచోదకులు జంకుతున్నారు. ఆయాతాండాల్లోని పాఠశాలలో పాఠాలు బోధించేందుకు వెళ్లే ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, పడుతున్నపాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. దెబ్బతిన్న రోడ్డును అధికారులు, పాలకులు స్పందించి మరమ్మతులు చేయించాలని తండాలవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## అల్లాదుర్గంలో ఉత్సాహంగా సిఎం కప్ ర్యాలీ



అల్లాదుర్గంలో సిఎం క్రీడాకప్ ర్యాలీలోపాల్గొన్న నాయకులు, అధికారులు

**అల్లాదుర్గం, జనవరి 17, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో శనివారం సిఎం క్రీడాకప్‌ను పురస్కరించుకుని అధికారులు, నాయకులు, యువకులు ఉత్సాహభరితంగా ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని బస్టాండ్ ఆవరణలోని గాంధీవిగ్రహంనుంచి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలవరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచులు ఫోరం ఉపాధ్యక్షురాలు సౌమ్యసురేష్‌గౌడ్, ఆయాగ్రామాల సర్పంచులు శశిధర్‌రెడ్డి, హరికృష్ణ, శంకర్‌నాయక్, వీరన్నపటేల్, రమ్యభూమిరెడ్డి, కళాయి పాండు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు బీదయ్య, నాయకులు చెన్నప్ప, బాలకిషన్, సదానందం, షరీఫ్, ఆంజనేయులు, నర్సింలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**నారాయణఖేడ్, జనవరి 17, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లను అధికారులు శనివారం విడుదల చేశారు. మున్సిపాలిటీలో 15 వార్డులకు రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. ఒకటవ వార్డు 1వార్డ్ ఓసి, 2వవార్డ్ ఎస్సీ మహిళ కాగా, 3వవార్డ్ బిసి మహిళ, 4,8,9,12 జనరల్ కేటాయించగా, 5వవార్డ్ ఎస్టీ జనరల్‌కాగా, 6వార్డ్ ఎస్సీ జనరల్ కేటాయించారు. 7వవార్డ్ బిసి జనరల్, 10వవార్డు బిసి జనరల్ 11వవార్డు మహిళ జనరల్, 12 జనరల్, 13 బిసి, 14,15 జనరల్ మహిళ జనరల్ స్థానాలను ఖరారుచేశారు. శనివారం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఆల్ పార్టీస్ సమావేశంలో మహిళ రిజర్వేషన్లను ఖరారుచేశారు.

## విశ్రాంత ఉద్యోగుల డైరీ, క్యాలెండర్‌ల ఆవిష్కరణ

-కార్యక్రమంలో పాల్గొని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 17, ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రశాఖ ముద్రించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను రామచంద్రాపురం మండలశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర 2026 డైరీ, క్యాలెండర్‌లను ముద్రించిన విశ్రాంత ఉద్యోగుల సంఘ బాధ్యులకు, సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రాపురం మండలశాఖ అధ్యక్షులు పి.రాంరెడ్డి, ప్రధానకార్యదర్శి సిహెచ్.రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి.నాగభూషణం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.ప్రతాప్‌రెడ్డి, మండలశాఖ బాధ్యులు మధుసూదన్‌శర్మ, టి.ఆర్.ప్రకాష్, మానయ్య, బి.వెంకటేశ్వర్లు, విఠలాచారీ, శ్రీనివాస్‌రెడ్డి, డి.పోచయ్య, కిషన్, సుధాకర్‌రెడ్డి, సి.గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపల్ బిసి జనరల్‌కు రిజర్వు

**జహీరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:**
జహీరాబాద్ మున్సిపాలిటీ బిసి జనరల్‌కు రిజర్వు అయినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన కోహీర్‌మున్సిపాలిటీ ఎస్సీ జనరల్‌కు రిజర్వు అయింది. అధికారుల కథనం ప్రకారం జహీరాబాద్ మున్సిపల్ వార్డులవారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. జహీరాబాద్ మున్సిపల్‌లో 37వార్డులు ఉండగా ఒక వార్డు ఎస్టీకి, 4వార్డులు ఎస్సీలకు, 13 బిసిలకు, 19వార్డులు జనరల్‌కు రిజర్వు అయ్యాయి. 7వవార్డు ఎస్టి జనరల్‌కు, 8,20వార్డులు ఎస్సీ మహిళలకు, 19,26 వార్డులు ఎస్సీ జనరల్‌కు, 21,23,24,29,34,35వార్డులు బిసి మహిళలకు, 11,12,15,17,25,28,36 వార్డులు బిసి జనరల్‌కు 2,4,5,6,16,18,23,27,30,32వార్డులు జనరల్‌మహిళలకు రిజర్వ్ అయ్యాయి. 1,3,9,10,13,14,22,31,37 వార్డులు జనరల్‌కు రిజర్వ్ అయ్యాయి.

**కోహీర్ మున్సిపాలిటీ ఎస్సీ జనరల్...**
కోహీర్ మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా 1వవార్డు జనరల్ మహిళకు, రెండవ వార్డు ఎస్సీ జనరల్‌కు, 3వవార్డు ఎస్టీ జనరల్‌కు, 4వవార్డు ఎస్సీ జనరల్‌కు, 5వవార్డు ఎస్సీ మహిళకు, 6వవార్డు బిసి జనరల్‌కు, 7,8 వార్డులు జనరల్‌కు, 9వవార్డు జనరల్ మహిళకు, 10వవార్డు జనరల్ మహిళలకు, 11వవార్డు బిసి జనరల్‌కు, 12వవార్డు ఎస్సీ మహిళకు, 13వవార్డు జనరల్‌కు, 14వవార్డు జనరల్‌కు, 15వవార్డు బిసి మహిళకు, 16వవార్డు జనరల్ మహిళకు రిజర్వ్ అయ్యాయి.


## మాల సామాజికవర్గానికీ టికెట్లు కేటాయించాలి

-మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ

**చేర్యాల, జనవరి 17, ప్రభాతవార్త:**
చేర్యాలమున్సిపాలిటీ ఎన్నికలలో మాల సామాజికవర్గానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు తగిన ప్రాతినిధ్యాన్ని కల్పించాలని జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుట్టి సత్యనారాయణ డిమాండ్‌చేశారు. చేర్యాల గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడుగాని, గత మున్సిపాలిటీ పాలకవర్గంలో మాల సామాజికవర్గానికి ఎటువంటి ప్రాతినిధ్యం ఇవ్వకుండా ప్రధానపార్టీలు అణచివేతకు గురిచేసాయని, ఈసారి అదేవైఖరితోకాకుండా సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకుని ప్రధాన రాజకీయపార్టీలు మాల సామాజికవర్గానికి టికెట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం వెంకటేష్, యువజన అధ్యక్షులు చందా శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# అనుకున్నదొక్కటి..అయ్యింది మరొక్కటి..

-ఆశావహులను నిరుత్సాహపరిచిన రిజర్వేషన్లు



**చేర్యాల, జనవరి 17, ప్రభాతవార్త:**
మున్సిపల్ రిజర్వేషన్ల ప్రకటనతో ఆశావహుల్లో నిరుత్సాహం నెలకొంది. ఆశావహులు అనుకున్నదొక్కటి అయ్యింది మరొకటిగా చేర్యాల మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారయ్యాయి. చేర్యాల మున్సిపల్‌లో 12వార్డులుండగా చైర్మన్ స్థానాన్ని ఎస్సీ మహిళకు కేటాయించగా 1వవార్డు (బిసిమహిళ), 2వవార్డు (ఎస్సీమహిళ), 3,4వ వార్డులు (జనరల్ మహిళ), 5వవార్డు(జనరల్), 6వవార్డు(ఎస్సీ జనరల్), 7వ వార్డు (బిసిజనరల్), 8వవార్డు(ఎస్టీ జనరల్), 9వవార్డు(బిసిజనరల్), 10వవార్డు (జనరల్‌మహిళ), 11వవార్డు(జనరల్), 12వవార్డు(జనరల్‌మహిళ) రిజర్వేషన్లు ఖరారుకావడంతో కొంత మంది వారికి అనుగుణంగా రిజర్వేషన్లు రాకపోవడంతో పోటీచేసే అవకాశం కోల్పోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. వివిధ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సాహవంతులు, యువకులు ఈసారి ఎన్నికల్లో పోటీచేసేందుకు సన్నద్ధమయ్యారు. ఇందుకోసం గత రెండునెలల నుండే వివిధ మార్గాల్లో ప్రజలను ఆకట్టుకునేవిధంగా వార్డుల్లో బహుమతులు, ఆర్థిక సహాయాలు అందించడంతోపాటు మార్గాలను కూడా ఎంచుకున్నారు. పండగలు పబ్బాలకు, శుభకార్యాలకు, ఇతరకార్యక్రమాలకు కూడా ప్రజల మన్నలను పొందేందుకు సహాయసహకారాలు అందించారు. కాని వారికి అనుగుణంగా రిజర్వేషన్లు రాకపోవడంతో కొందరు నిరుత్సాహానికి గురయ్యారు.

**మళ్ళీ పోటీచేసిగెలిస్తే, అభివృద్ధి వారికేసాధ్యం...**
చేర్యాల మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ ఎస్సీ మహిళకు రావడంతో గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో (ఎస్సీమహిళ) సర్పంచిగా గెలుపొంది పట్టణాన్ని ఎంతో అభివృద్ధిచేశారని, మళ్ళీ చైర్‌పర్సన్‌గా పోటీచేసి గెలిస్తే మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని పలువురు అనుకోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి ప్రజల మన్ననలను పొందడంతో వారిని మరొక్కసారి పట్టణ ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



వాటర్‌ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ధూళిమిట్ట, జనవరి 17, ప్రభాతవార్త:**
మండలంలోని హనుమతండాలో నూతన మినరల్ వాటర్ ప్లాంట్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కానుకుంటలో రోడ్డుభద్రతా వారోత్సవాలు



యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్సై లక్ష్మీకాంత్‌రెడ్డి

**గుమ్మడిదల, జనవరి 17, ప్రభాతవార్త:**
గుమ్మడిదలమండలం కానుకుంటగ్రామంలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన గుమ్మడిదల సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మైనర్లు వాహనాలునడపకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే మద్యంసేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ప్రతి ఒక్కరూ సీటుబెల్టు, హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి ఇప్ప పెంటారెడ్డి, ఉపసర్పంచి పాషా, వార్డుమెంబర్లు, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అంజాద్‌ఖాన్, గ్రామ నాయకులు, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల మున్సిపాలిటీ వార్డువారీ రిజర్వేషన్లు ఖరారు

**గుమ్మడిదల, జనవరి 17, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో సమావేశంనిర్వహించి గుమ్మడిదలమున్సిపాలిటీకి సంబంధించిన వార్డువారీ రిజర్వేషన్లను ఖరారుచేశారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం-2019, జనాభా ఆధారంగా ఈ రిజర్వేషన్ విధానాన్ని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీలోని మొత్తం 22వార్డులకు వర్తించేవిధంగా ఎస్సీ,ఎస్టీ,బిసి, జనరల్ కేటగిరీలకు రిజర్వేషన్లు కేటాయించారు.

**వార్డువారీ రిజర్వేషన్ విధానం ఈ విధంగా ఉంది...**
ఎస్టీ(జనరల్)-7వవార్డు, ఎస్సీ(మహిళ)-19వవార్డు, ఎస్సీ(జనరల్)-21వవార్డు, బిసిమహిళ-20,22,10,12వార్డులు, బిసి(జనరల్)-5,11,14,17వార్డులు, అన్‌రిజర్వ్‌డ్/జనరల్(మహిళ)-1,2,4,6,9,15 వార్డులు, (జనరల్)-3,8,13,16,18 వార్డులు మొత్తం 22వార్డులకు ఈ రిజర్వేషన్లు ఖరారుచేయడంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు స్పష్టత వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా అన్నివర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా యంత్రాంగం పేర్కొంది.

## ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారు

**పటాన్‌చెరు, జనవరి 17, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు మండల పరిధిలోని రెండు మున్సిపాలిటీలకు మున్సిపల్ చైర్మన్‌తోపాటు కౌన్సిలర్ రిజర్వేషన్లు ప్రభుత్వం ఖరారుచేసింది. రెండు మున్సిపాలిటీలలో చైర్మన్లుగా మహిళలకే అవకాశం దక్కనుంది. ఇస్నాపూర్ మున్సిపాలిటీ వివరాలు...ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సీటు జనరల్‌మహిళకు, ఇంద్రేశం చైర్మన్ సీటు ఎస్సీమహిళకు కేటాయించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 26వార్డులకుగాను 6స్థానాలు జనరల్, 7స్థానాలు జనరల్‌మహిళ, 4స్థానాలలో బిసిజనరల్, 4 స్థానాలలో బిసిమహిళ, రెండుస్థానాలు ఎస్సీజనరల్, రెండుస్థానాలు ఎస్సీమహిళ, ఒకస్థానం ఎస్టీజనరల్‌లకు రిజర్వు అయ్యాయి. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో 18వార్డులకుగాను మూడుస్థానాలు జనరల్, ఆరుస్థానాలు జనరల్‌మహిళ, రెండుస్థానాలలో బిసిజనరల్, ఒకస్థానంలో బిసిమహిళ, మూడుస్థానాలు ఎస్సీజనరల్, రెండుస్థానాలు ఎస్సీ మహిళ, ఒకస్థానం ఎస్టీజనరల్ కేటాయిస్తూ రిజర్వేషన్లు వెలువడ్డాయి. జిల్లాలో నూతనంగా ఏర్పడి ప్రతి ఒకరూ ప్రతిష్ఠాత్మకంగా చూస్తున్న రెండుమున్సిపాలిటీలు మహిళలకు ఖరారు అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు సహకరించకపోవడంతో చైర్మన్ సీట్లపై ఆశపెట్టుకున్న కొందరు ఆశావహుల ఆశలపై నీళ్ల చల్లినట్లైంది. మరికొందరు చైర్మన్ పీఠమే లక్ష్యంగా తమ సతీమణులను, కూతుర్లను, కోడళ్లను రంగంలోకి దింపి చైర్మన్‌పదవి దక్కించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఏదేమైనా నగరానికి అనుకొని ఉన్న ఈ రెండుమున్సిపాలిటీలలో ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా హోరాహోరీగా జరగనున్నాయి.

## ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం

-హుస్నాబాద్ సిఐ కోండ్ర శ్రీనివాస్



సిసి కెమెరాలను ప్రారంభించిన హుస్నాబాద్ సిఐ, ఎస్ఐలు

**హుస్నాబాద్ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:**
ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం అని హుస్నాబాద్ సిఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని బంజేరుపల్లి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన 5సిసి కెమెరాలను హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డితోకలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా సొంతఖర్చుతో కెమెరాలు ఏర్పాటుచేసుకున్న బంజేరుపల్లి గ్రామస్థులను ఎస్ఐ లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలోని ప్రధానకూడళ్ల, ప్రవేశమార్గాల్లో ఈ కెమెరా లను అమర్చడంవల్ల 24గంటల నిఘా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌ల ఖరారుతో మొదలైన ఎన్నికల సందడి

**జహీరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:**
జహీరాబాద్, కోహీర్ మున్సిపాలిటీలకు త్వరలో జరుగనున్న ఎన్నికల రిజర్వేషన్లు ఖరారుకావడంతో ఎన్నికలసందడి మొదలయింది. జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి బిసి జనరల్‌కు, కోహీర్ మున్సిపాలిటీ ఎస్సీ జనరల్‌కు రిజర్వు అయ్యాయి. జహీరాబాద్ మున్సిపాలిటీలో 37వార్డులకుగాను ఒకటి ఎస్టీలకు, 34ఎస్సీలకు, 13బిసిలకు 19జనరల్‌స్థానాలకు రిజర్వు అయ్యాయి. జనరల్ స్థానాల్లో ఎక్కువగా బిసి మహిళ, జనరల్ మహిళలకు కేటాయించడంతో జనరల్ స్థానాల్లో పోటీ చేసేందుకు తయారైన కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి, ఎంఐఎం నాయకులకు కొన్నివార్డులలో రిజర్వేషన్లు నిరుత్సాహానికి గురిచేశాయి. మహిళలకు రిజర్వు అయిన స్థానాల్లో తమ సతీమణులను రంగంలోకి దింపేందుకు ప్రణాళికలు సిద్ధంచేసుకుంటున్నారు. జహీరాబాద్ పట్టణంతో పాటు పస్తాపూర్, రంజోల్ గ్రామాల జనరల్ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారు. తమవార్డులో రిజర్వేషన్లు అనుకూలంగా లేనివారు తమకు అనుకూలంగా ఉన్న ఇతర వార్డులలో పోటీ చేసేందుకు సై అంటున్నారు.